క్లుప్తంగా

నోట్‌బుక్స్ పంపిణీ



చార్టెడ్ అకౌంటెంట్‌ను సత్కరిస్తున్న లయన్స్, పాఠశాల ప్రతినిధులు

జనగామ: పట్టణంలోని బీరప్పగడ్డ శ్రీ సరస్వతీ శిశు మందిర్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలతో పాటు పలకలు, పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. మంగళవారం డాక్టర్, చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవం పురస్కరించుకుని క్లబ్ అధ్యక్షుడు బండ దయాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో లయన్ పూర్వ జోన్ చైర్మన్ జైన రమేశ్ సహకారంతో విద్యార్థుల మెటీరియల్ అందించారు. అనంతరం డాక్టర్ మాచర్ల భిక్షపతి, చార్టెడ్ అకౌంటెంట్ లయన్ బుస్సా సిద్దేశ్వర్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లయన్ పూర్వ రీజియన్ చైర్మన్ ఎడమ సంజీవరెడ్డి, పూర్వ జోన్ చైర్మన్ తీరుపల్లి కృష్ణారెడ్డి, కోశాధికారి కాసం సుకుమార్, తొడుపునూరు వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నాన్నారు.

ఘనంగా ఎల్‌హెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

జనగామ రూరల్/చిల్పూరు: లంబాడ హక్కుల పోరాట సమితి(ఎల్‌హెచ్‌పీఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చౌరస్తాలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు అజ్మీరా స్వామి నాయక్, మీట్యానాయక్, భిక్షపతి, రాజేందర్, కోర్ర కాల్‌రాం, సురేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య

రఘునాథపల్లి: బావిలో దూకి ఓ వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కోమల్లలో మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కారంపాడి రామక్క(65) అనే మతిస్థిమితం కోల్పోయిన వృద్ధురాలు ఇంట్లో ఒంటరిగా జీవనం సాగిస్తుంది. కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన రామక్క గ్రామ సమీపంలోని బావి వద్దకు వెళ్లి అందులో దూకింది. కూలీలు గుర్తించి వెంటనే స్థానికులకు, పోలీసులకు సమాచారమందించారు. పైరింజన్ సాయంతో బావిలో నుంచి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతురాలి కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

విద్యార్థులకు చేయూత

కొడకండ్ల: మండలంలోని హక్యాతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు దాతలు భరత్‌మాణికరెడ్డి దంపతులు చేయూతనందించారు. విద్యార్థులకు ఉపయోగకరమైన పరీక్ష ప్యాడ్, వాటర్ బాటిళ్లు, డైరీ, టెబుల్‌బుక్స్, టూత్ బ్రష్, జావ కోసం గ్లాసులను అందించగా మంగళవారం హెచ్‌ఎం రజిత అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు శ్రీవణ్య తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య పనితీరుపై సమీక్ష



రఘునాథపల్లి: మండల కేంద్రంలోని నవభారతి మండల సమాఖ్య ఈసీ సమావేశానికి మంగళవారం అదనపు సెర్ప్ సీఈఓ కాత్యాయని హాజరయ్యారు. మండల సమాఖ్య, గ్రామైఖ్య సంఘాల పనితీరు, బుక్ కీపర్లు, సీఆర్పీల నిర్వహణపై ఆమె సమీక్షించారు. గ్రామైఖ్య సంఘాలు, గ్రామ సంఘాలు అభివృద్ధి చెందుతున్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల సమాఖ్య పనితీరు ఆదర్శంగా ఉందని ఆమె కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో డీఆర్డీఓ వసంత, ఐబీ డైరెక్టర్ సెర్ప్ నవీన్, ప్రాజెక్ట్ ఎడ్యుకేట్ డైరెక్టర్ రవీందర్, అదనపు డీఆర్డీఓ నురొద్దీన్, ఐబీ డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం సారయ్య, మురారి, సీసీలు రీనావతి, సంపత్, ఎల్లస్వామి, సరోజన, ఉమా, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల పట్టివేత

పాలకుర్తి టౌన్: కోడెలను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. ఎస్సై దూలం పవన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఎల్లరాయిని తొర్రూరు సమీపంలో ఖమ్మం నుంచి హైదరాబాద్‌కు గూడ్స్ డీసీఎం వాహనంలో మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. 22 కోడెలనుతో తరలిస్తున్న గూడ్స్ డీసీఎం వాహనాన్ని పాలకుర్తి పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై చెప్పారు. 22 కొడెలను పాలకుర్తిలోని గౌరి గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

మూసుకుపోయిన దారి



పార్కింగ్‌తో మూసుకు పోయిన రహదారి

పట్టణంలో పార్కింగ్ రహదారులకు దారి లేకుండా చేస్తుంది. వ్యాపార, వాణిజ్య సంస్థల ఎదుట పార్కింగ్ స్థలం లేక పోవడంతో రోడ్డు పైనే వాహనాలను నిలిపేస్తున్నారు. నెహ్రూ పార్కు ఏరియా ఎస్‌బీఐ(ఏడీబీ) బ్యాంకుతో పాటు తదితర పనుల కోసం వచ్చే వాహనాలను రోడ్డును పూర్తిగా ఆక్రమించేస్తూ పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ఏబీవీ జూనియర్ కళాశాల రూట్ నుంచి సమీప కాలనీలు, బీరప్పగడ్డ ప్రాంతానికి వెళ్లే వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. –జనగామ

తాగునీరు డ్రెయినేజీ పాలు



గిర్నిగడ్డలో నల్లకు ఆన్‌ఆఫ్ లేకపోవడంతో వృథాగా పోతున్న నీరు

పట్టణంలోని గిర్నిగడ్డ ప్రాంతంలోని ఓ కాలనీలో నల్లాకు ఆన్ ఆఫ్ బటన్ లేకపోవడంతో నీరంతా డ్రెయినేజీ పాలై పోతోంది. పురపాలిక అధికారులు వార్డుల పర్యటన చేస్తే అనేక సమస్యలను గుర్తించే అవకాశం ఉంటుంది. –జనగామ

దారెట్లా..



కాలనీ రోడ్డు మధ్య నిలిచిన వర్షం నీరు

పట్టణంలోని గణేష్‌వాడ వెంకన్న కుంట రూట్ అభయాంజనేయస్వామి ఆలయం ఎదురుగా ఉన్న కాలనీ దారిలో వరద నీరు నిండిపోవడంతో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది. మురికినీటి నుంచి ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాకాలం ముందే మట్టిరోడ్లు, కాలనీల దారులకు సంబంధించి రక్షణ చర్యలు తీసుకోవాల్సిన పురపాలిక అధికారులు పత్తా లేకుండా పోయారు. –జనగామ

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి



మాట్లాడుతున్న రఘునందన్‌రెడ్డి

రఘునాథపల్లి: చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిని ముందంజలో ఉండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాశాఖాధికారి రఘునందన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మండలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్–ఏఎక్సెల్ (ఏఐ) ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా 3,4,5 తరగతులలో వెనుకబడిన విద్యార్థులకు భాష, గణితం కనీస అభ్యసన స్థాయిని మెరుగు పరచడం, స్వీయ అభ్యసన కృత్యాలు ప్రదర్శితమవుతాయన్నారు. సమావేశంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు భారత రవీందర్,రాజ్‌పాల్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎంలు ఉపేంద్రం, ఉపాధ్యాయులు రామ్మోహన్, అనిల్‌కుమార్, శిరీష, కల్పన, అనూష, చైర్మన్ భారతమ్మ, సీఏ ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పీరీల సందడి



శివునిపల్లిలో పీరీలతో తిరుగుతున్న యువకులు

స్టేషన్‌ఘన్‌పూర్: మొహర్రం పండుగను పురస్కరించుని గ్రామాల్లో పీరీల సందడి కనిపిస్తుంది. గ్రామాల్లో పలువురు పీరీలను ఎత్తుకుని ఇంటింటా తిరుగుతూ దూలాహా..దూలాహా అంటూ సందడి చేస్తున్నారు. హిందువులు, ముస్లిం అంటూ తేడా లేకుండా గ్రామస్తులు అందరూ తమ ఇళ్ల ముందుకు వచ్చిన పీరీలను మొక్కుతూ తమకు తోచిన కానుకలను సమర్పిస్తున్నారు. కాగా పీరీల పండుగతో గ్రామాల్లో మతసామరస్యం నెలకొంటుంది.

పట్టణ అభివృద్ధికి పాటుపడాలి



మాట్లాడుతున్న ఎండీ అబ్బాస్

జనగామ రూరల్: మున్సిపల్ ఎన్నికలు నిర్వహించి పట్టణ అభివృద్ధికి పాటుపడాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ అన్నారు. మంగళవారం పట్టణంలోని గిర్నిగడ్డ ఏరియాలో ఎండీ అజారుద్దీన్ అధ్యక్షతన పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బాస్, జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రజా సమస్యలు పట్టణాల్లో పేరుకుపోయినాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గం లేకపోవడం స్పెషల్ అధికారులు సరిగా పనిచేయకపోవడంతో పట్టణాల్లో సమస్యలు పరిష్కారం కావడంలేదన్నారు. జోగు ప్రకాష్ , పట్టణ కార్యదర్శి. బూడిద గోపి, బాల్నే వెంకట మల్లయ్య, కల్యాణం లింగం, పల్లెర్ల లలిత, పాముకుంట్ల చందు, బొట్ల శ్రావణ్ పాము శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలపై హింసాకాండను ఆపాలి

జఫర్‌గఢ్: ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీలపై సాగిస్తున్న హింసాకాండను తక్షణమే నిలిపివేయాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రకృతి సహజ సిద్ధమైన వనరులను, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. దేశ సంపదను అంబాని, అదాని వంటి బడా కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండీ యాకుబ్‌పాష, పెండ్యాల సమ్మయ్య, ఎండీ జాఫర్, కూరపాటి చంద్రమౌళి, సత్యం పాల్గొన్నారు.

వైద్యులు దైవంతో సమానం



వైద్యులను సన్మానిస్తున్న క్లబ్ ప్రతినిధులు



జనగామ: సన్మానం పొందిన డాక్టర్లతో వీరేందర్

రఘునాథపల్లి: రోగుల ప్రాణాలను కాపాడే వైద్యులు దైవంతో సమానమని లయన్స్ పూర్వ జోనల్ చైర్మన్ కూరెల్లి ఉపేందర్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో రఘునాథపల్లి లయన్స్‌క్లబ్ కార్యదర్శి కడారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ వైద్యులు, స్థానిక ఆర్‌ఎంపీలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని ప్రజల ప్రాణాలు అనునిత్యం కాపాడుతూ మెరుగైన వైద్య సేవలు అందించే వైద్యులను మరువలేమన్నారు. రహీం, లక్ష్మీనారాయణ, ప్రదీప్, బచ్చు శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ దినోత్సవం

జనగామ: సూర్యాపేట రోడ్డులోని ఎస్‌పీఆర్ స్కూల్‌లో డాక్టర్స్ డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్నల్, డాక్టర్ భిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కల్నల్‌తో పాటు ఎస్‌పీఆర్ పూర్వ విద్యార్థులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ అనూషలను పాఠశాల కరస్పాండెంట్ కీర్తి వీరేందర్ శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించారు.

వైద్య వృత్తి పవిత్రమైనది

బచ్చన్నపేట: వైద్య వృత్తి చాలా పవిత్రమైనదని మండల వైద్యాధికారి సృజన అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో డాక్టర్స్ డే సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలను జరుపుకున్నారు. వైద్యులు సిద్దిసుదర్శన్‌రెడ్డి, ప్రసన్నకృష్ణ, అరుణకుమారి, దీప్తి, యూన్సీరెడ్డి, రమ్య, మమత, మాధురి, అన్నాంబిక పాల్గొన్నారు.

వైద్యుల సేవలను ప్రజలు మరువరు

దేవరుప్పుల: తల్లిదండ్రులు జన్మనిస్తే పునర్జన్మను ప్రసాదించే వైద్యుల సేవలను ప్రజలు మరువరని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గోలి చిన్న ఉప్పల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని డాక్టర్స్ డే సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాజపూడి రవితేజను లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వపు అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి, మర్రి పట్టాభి రాం రెడ్డి, పెద్దాపురం వెంకటేశ్వర శర్మ, గడ్డం సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ.. కాంగ్రెస్ జెండా



చెక్కులు పంపిణీ చేస్తున్న నర్సింహారెడ్డి

డీసీసీ ఉపాధ్యక్షుడు నర్సింహారెడ్డి

నర్మెట: బడుగు బలహీన వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన సాగుతోందని, కాంగ్రెస్ జెండా పేదలకు అండగా నిలుస్తుందని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన ఆయన మాట్లాడారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన హన్మంతాపూర్‌కు చెందిన రాయారపు లక్ష్మికి రూ. 60 వేలు, దండిగ స్వప్న రూ.37,500లు చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా, మండల నాయకులు వలబోజు శ్రీనివాస్, మంకెన మోహన్‌రెడ్డి, కన్నెబోయిన రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ యసర్ల అంజయ్య, ఇరుగు కృష్ణమూర్తి , సున్నావత్ రామకృష్ణ, ప్రజ్ఞాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



ధర్నా చేస్తున్న ముత్తారం గ్రామస్తులు, బీఆర్‌ఎస్ నాయకులు

పాలకుర్తి టౌన్: అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట మూత్తారం గ్రామ నిరుపేదలు ధర్నా నిర్వహించారు. వారికి బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ సంఘీభావం తెలిపారు. ముత్తారం గ్రామంలో 23 మంది ఇందిరమ్మ ఇళ్లకు ఎంపిక కాగా మొత్తం కాంగ్రెస్ కార్యకర్తలే పంచుకున్నారని గ్రామస్తులు పాడిశెట్టి రజిత, పూజారి మమత, కుదురుపాక యశోధ, మంగమ్మ ఆరోపించారు. ముత్తారం గ్రామ నిరుపేదలను ఎంపిక చేయాలని తహసీల్దార్, ఎంపీడీఓకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్లా నాగిరెడ్డి,పాము శ్రీనివాస్, మచార్ల ఎల్లయ్య, కారుపోతుల వేణు, కదుల కర్ణాకర్‌రెడ్డి, మహేందర్‌నాయక్, చింతకింది ఉపేందర్, ఉపేందర్, మురళీధర్‌రావు, కత్తి సైదులు, కోల నారాయణ, గాదేపాక శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



విద్యార్థులకు టైలు, బెల్టులు అందజేస్తున్న ఎంఈఓ

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సౌకర్యాలతో పాటు అర్హత, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎంఈఓ కొమురయ్య అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు రేవతి సొంత ఖర్చులతో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు టైలు, బెల్టులు, షూష్, సాక్సుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం రియాజుద్దీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈఓ మాట్లాడారు. తమ పాఠశాల విద్యార్థులు ప్రైవేటు పాఠశాలల పిల్లలకు ధీటుగా ఉండాలనే లక్ష్యంతో ఉపాధ్యాయురాలు రేవతి పాఠశాల విద్యార్థులకు టైలు, బెల్టులు, షూష్, సాక్సులు అందించడం సర్వత్రా అభినందనీయమన్నారు. కార్యక్రమంలో శివునిపల్లి కాంప్లెక్స్ హెచ్‌ఎం కె.రమేష్, ఉపాధ్యాయులు రాజేందర్, భూపాల్, రేవతి, అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఎమ్మార్సీ సిబ్బంది గిరి, గౌరమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ ముఖ్యం



మాట్లాడుతున్న ప్రవీణ్‌కుమార్

రఘునాథపల్లి: మారిన జీవన విధానంలో ఊహించని ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, వీటిని అదిగమించి ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు హెల్త్, లైఫ్ కవరేజీ వంటి పాలసీలు తీసుకోవాలని కంచనపల్లి సెంట్రల్ బ్యాంకు మెనేజర్ ప్రవీణ్‌కుమార్ సూచించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురష్కరించుకొని మంగళవారం ఆయన మండలంలోని కోమల్లలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి అక్కడి డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ, జీవిత బీమాకు సంబంధించిన సెంట్రల్ బ్యాంకులో అందుబాటులో ఉన్న సెంట్ సంజీవని, పీపీఎఫ్, సుఖన్య సమృద్ధి, ఇన్సూరెన్స్, సెంట్ సాలరీ, సెంట్ క్వీన్ మొదలైన సేవలను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది ఉన్నారు.

బాట ఇలా.. బడికి వెళ్లేది ఎలా?



బురద రోడ్డు వద్ద నిరసన తెలుపుతున్న విద్యార్థులు

చిల్పూరు: బాట ఇలా బడికి వెళ్లేది ఎలా అంటూ కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొండాపూర్ తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు బురద మయంగా ఉన్న రోడ్డుపై మంగళవారం నిరసన తెలిపారు. తండాలో ఉన్న పాఠశాలలో 20 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల వరకు ఉన్న రోడ్డు మట్టి బాట కావడంతో చిన్న వర్షం పడినా బురదగా మారుతుంది. గత రెండు రోజుల నుంచి వర్షాలు పడుతుండడంతో ప్రస్తుతం నడువరాకుండా అయింది. ఈవిషయమై హెచ్‌ఎం వాణిరాణి మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలి

రఘునాథపల్లి: మండలంలోని గోవర్ధనగిరి శివారులోని గోపాలస్వామి తండా ప్రధాన రహదారిపై కంకర పరిచి పత్తాలేకుండా పోయారని,, వెంటనే బీటీ రోడ్డు పనులు పూర్తి చేయాలని జిల్లా సేవాలాల్‌సేన అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన తండావాసులు, సంఘం నాయకులతో కలిసి అసంతృప్తి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ హైవే నుంచి మూడు కిలోమీటర్ల దూరంలోని గోపాల్‌స్వామితండాకు ఏడాది క్రితం కాంట్రాక్టర్ కంకరపరిచి.. ఇప్పటికి బీటీ వేయడం లేదన్నారు. కంకరపై ప్రయాణం చేస్తూ నిత్యం తండావాసులు ఇబ్బందులు, ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు బానోతు విజయ్‌కుమార్, రూప్‌సింగ్, భిక్షపతి, పాండ్యా, జయరాం పాల్గొన్నారు.

సమాజహితమే ఎమ్మార్పీఎస్ లక్ష్యం



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: సమాజహితమే ఎమ్మార్పీఎస్ ఉద్యమ తత్వమని, సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణాన్ని కాంక్షిస్తూ ఎమ్మార్పీఎస్ తన ఉద్యమాన్ని కొనసాగిస్తుందని ఎంఎస్‌ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడు తోకల చిరంజీవి అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుర్రం నవీన్ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మాదిగ సమాజానికి దక్కాల్సిన రిజర్వేషన్ల కోసం పోరాడుతూనే మరోవైపు నిరాదరణకు గురైన వృద్ధులు, వికలాంగులు, వితంతువుల కోసం పోరాడి వారికి పెన్షన్లు సాధించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 7న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని ఆయన కోరారు. చాడ ఏలియా, గాదె శ్రీధర్, నలిమెల నాగరాజు, ఆరూరి శ్రీను, రడపాక ఆదాం తపాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

చిల్పూరు: ఈనెల 7వ తేదీన నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ ఇల్లందుల సుదర్శన్ పిలుపునిచ్చారు. చిన్నపెండ్యాల గ్రామంలో మంగళవారం మండల ఇన్‌చార్జ్ చాడ ఏలియ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పద్మశ్రీ మంద కృష్ణ పిలుపు మేరకు ఈనెల 7వ తేదీన అన్ని గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ తోకల చిరంజీవి, ఉపాధ్యక్షుడు ఆరూరి శ్రీనివాస్, ముత్యాల సంపత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు. అధ్యక్షుడిగా చుక్క రాకేష్, ఉపాధ్యక్షులు ఇల్లందుల ప్రవీణ్, లింగం, వినయ్‌రాజు, అభినందన్, సురేష్, అంజి, రాజు ఎన్నికయ్యారు.

వైభవంగా అష్టదళ పాద పద్మారాధన పూజ

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం భక్త జనసందోహం నడుమ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతుల ఆధ్వర్యంలో అష్టదళ పాద పద్మారాధన పూజ వైభవోపేతంగా నిర్వహించారు. భక్తుల సమక్షంలో 108 బంగారు పుష్పాలు, వెండి పాదపద్మంను అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ స్వామివారి ముందు ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, వీరన్న, భక్తులు పాల్గొన్నారు.

పరామర్శ

నర్మెట/బచ్చన్నపేట/తరిగొప్పుల: ఇటీవల ప్రమాదవశాత్తు జారిపడి చికిత్స అనంతరం నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని నర్మెట్ట, బచ్చన్నపేట, తరిగొప్పుల మండలాల నాయకులు మంగళవారం పరామర్శించారు. ఎమ్మెల్యే త్వరగా కోలుకుని ప్రజాసేవలో నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. పల్లాను పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్‌రెడ్డి, నాయకులు నక్కల రవి, గంగం ప్రవీణ్ రెడ్డి, శరత్, బైరి బాలమల్లు, మహదేవ్, జగన్మోహన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, హరిత, యాదయ్య, రాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీకి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి

జఫర్‌గఢ్: పాఠశాలల తనిఖీకి ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర

సంక్షిప్త సమాచారం

కార్యదర్శి కానుగంటి రంజిత్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రెండో రోజు తిమ్మంపేట, కేజీబీవీ, జఫర్‌గఢ్ ఉన్నత, ప్రాథమిక, సాంఘిక సంక్షేమ గురుకుల, కోనాయిచలం, తిడుగు, ఉప్పుగల్లు, రేగడితండా, టీబీతండా పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మంగు జయప్రకాశ్, తాడూరి సుధాకర్, భూక్యా వంశీకృష్ణ, పాము భానుప్రకాశ్, కందుల శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ

తరిగొప్పుల: మండలంలోని సోలిపురం గ్రామంలోని దుర్గమ్మ ఆలయంలో గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఆలయం ఇనుప గ్రిల్స్‌ను పగులగొట్టి హుండీకి కన్నం చేసి అందులోని నగదును ఎత్తుకెళ్లారని గ్రామస్తులు తెలిపారు. దుర్గామాత ఆలయం ఇటీవలే ప్రథమ వార్షికోత్సవం పండుగ నిర్వహించడం జరిగిందని, ఆలయం ప్రారంభం నాటి నుంచి హుండీలోని నగదును లెక్కించలేదని తెలిపారు. ఇట్టి విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

హక్కుల సాధనకు పోరాటాలు చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: కేంద్రంలో, రాష్ట్రంలో పాలకులు, ప్రభుత్వాలు మారినా కార్మికుల తలరాతలు మారడం లేదని, కార్మికుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం రాష్ట్ర కోశాధికారి తాటికొండ మధు అన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో బీఎన్‌ఆర్‌కేఎస్ మండల కమిటీ సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మధు మాట్లాడారు. బీఎన్‌ఆర్‌కేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల అనీల్‌కుమార్, కార్యదర్శి చింత శ్రీనివాస్, నాయకులు పొన్నకంటి బాబు, గోనెల రాజు, సాగ వీరయ్య, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

లింగాలఘణపురం: నేలపోగులలో ఇటీవల మృతి చెందిన గౌరగల్ల ఎల్లమ్మ కుటుంబానికి మంగళవారం మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ల నర్సయ్య క్వింటాల్ బియ్యం అందజేశారు. ఆ కుటుంబానికి సానుభూతి తెలిపి అండగా ఉంటామని అన్నారు. ఆయనతో పాటు నాయకులు రాజు, నాగరాజు, అశోక్, కొంరయ్య, అబ్బసాయిలు, సోమయ్య, మధు, రామచంద్రు ఉన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

బచ్చన్నపేట: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఈ నెల 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మె బుక్‌లెట్‌ను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. మండల కన్వీనర్ అన్నెబోయిన రాజు, ఎనుగుల కిష్టయ్య, ఎర్ర కనుకయ్య, సిద్దులు, పెంటయ్య, బాపురావు, చాన్ పాషా, లక్ష్మి, రవి, మైసయ్య, కల్పన పాల్గొన్నారు.